

ర్యాలీగా అయోధ్యకు వెళ్తున్న రామభక్తులు తదితరులు

అయోధ్యకు వెళ్లే రామభక్తులకు ఘనసత్కారం

బర్కత్‌పుర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి అయోధ్యకు వెళ్తున్న రామభక్తులకు పలువురు బీజేపీ నేతలు వీడ్కోలు పలికారు. మంగళవారం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ వై.అమృత, శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌లు అయోధ్య వెళ్లే రామభక్తులను శాలువాకప్పి సత్కరించారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు లింగం, సంగీత గురువులు పూస నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం


లక్ష్మణ్‌కుమార్

నల్లకుంట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణకు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారు.. కానీ ఎస్సీ కార్పొరేషన్ నిధులు దళితబంధుకు కేటాయించలేకపోతున్నారని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యేడాది పూర్తవుతున్నా దళితులకు ఎలాంట రుణాలు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు వెంటనే నిధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యువత సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విఠల్

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ సలహాదారు కొటికె విఠల్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల్లో భాగంగా చిక్కడపల్లిలో పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన విఠల్ మాట్లాడుతూ.. తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన యువతకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, వెంకటరవికుమార్, అల్లాడి శ్రీనివాస్, నీలా శ్రీధర్, రాజయ్యగుప్తా, రవిగుప్తా, రమణయ్యగుప్తా, కుమార్, మల్లికార్జున్, గురుప్రసాద్, భూపతిరాజు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్ఠతకు పాటుపడాలి


బీజేపీ సభ్యత్వం తీసుకుంటున్న శేషసాయి

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ పేర్కొన్నారు. క్రియాశీల సభ్యులందరూ పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని సూచించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేయ్యూరు శేషసాయి, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రదీప్ ప్రభాస్‌లకు సభ్యత్వాన్ని అందజేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ, అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వంద మంది ఆపైన సాధారణ సభ్యత్వం చేసిన వారికి పార్టీ క్రియాశీల సభ్యత్వం ఇస్తుందన్నారు.


మాట్లాడుతున్న దైవజ్ఞశర్మ, బీఎం అర్జున్‌రావు తదితరులు

భారతీయ వివాహ వ్యవస్థకు ప్రత్యేక స్థానం

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారతీయ వివాహ వ్యవస్థకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉందని, ఈ వివాహ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి మ్యారేజీ బ్యూరో నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ పేర్కొన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆలిండియా మ్యారేజీ బ్యూరో అసోసియేషన్ జేఏసీ చైర్మన్ బీఎం.అర్జున్‌రావు అధ్యక్షతన మ్యారేజీ బ్యూరో అసోసియేషన్ల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమావేశానికి అధ్యక్షత వహించిన అర్జున్‌రావు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోని మ్యారేజీ బ్యూరోలను ఒకే గూటిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో జాతీయ స్థాయి ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో సలాంద్రి సూర్యభద్రరావు, ఏ.వీరభద్రరావు, బి.ఏసురత్నం, హరినాథ్‌గౌడ్, ఎం.చంటిబాబు, పట్టాభి రామయ్య, సాయిప్రసాద్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ వెనుక కుట్రపై విచారణ చేయాలి


దశరథ్

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నాటి ఏపీ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం వెనుక ఉన్న కుట్రపై సమగ్ర విచారణ జరపాలని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జంగం దశరథ్ కోరారు. మంగళవారం సాయంత్రం ఆయన చిక్కడపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబును అక్రమంగా నాటి జగన్ ప్రభుత్వం అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. సమర్థవంతమైన, నిజాయితీ గల అధికారులతో ఈ కుట్రపై విచారణ చేయించాలని దశరథ్ కోరారు. చంద్రబాబు లాంటి హై ప్రొఫైల్ వ్యక్తినే కుట్రలు చేసి అరెస్ట్ చేస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇది మొత్తం వ్యవస్థకు జరిగిన అన్యాయమన్నారు.


శ్యామ్‌బాబా మందిర్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మురళీకృష్ణ

అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసిన మురళీకృష్ణ

బర్కత్‌పుర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కాచిగూడలోని శ్యామ్‌బాబా మందిర్ వద్ద శీతకా లం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.పీ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనాథలకు దుప్పట్లను పంపిణీ చేశారు. దాదాపు 20 మంది అనాథలకు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, నానీ, అనిల్‌కుమార్, కదారి కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాలింగార్చన

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయం ఆవరణలోని పార్వతి క్షీరలింగేశ్వరస్వామి మందిరంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో మహాలింగార్చన చేశారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా జరిపారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలను వెలిగించి దీపారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మారెడ్డి, అర్చకులు కాశీనాథశర్మ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన వరదనీటి కాలువ పనులు

● జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం ● కాంట్రాక్టర్ నిర్లక్ష్యం


వెంకటరమణ థియేటర్ వద్ద అస్తవ్యస్తంగా వరద నీటి కాలువ పనులు

బర్కత్‌పుర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వరదనీటి కాలువ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పనులు ప్రారంభించి 4 నెలలు గడిచినా వరదనీటి కాలువ పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాచిగూడ డివిజన్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి రిలయన్స్ డిజిటల్ ఎదురుగా పెట్రోల్ బంకు నుంచి లింగంపల్లి చౌరస్తా వరకూ ప్రధాన రహదారికి ఇరువైపులా కోటి రూపాయల వ్యయంతో వరద నీటి కాలువ నిర్మాణ పనులను ఆగస్టు 5వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ కన్నె ఉమాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండడం ప్రధాన రహదారి కావడంతో నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రెండుసార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే కాంట్రాక్టర్ మాత్రం పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. వరద నీటి కాలువ కోసం పైప్‌లైన్‌లు వేసినా వెంకటరమణ థియేటర్ వద్ద పనులు అసంపూర్తిగా మిగిలాయి. దీంతో ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అదే విధంగా పైప్‌లైన్ పైన మ్యాన్‌హోల్స్ నిర్మాణ పనులు కూడా అసంపూర్తిగా ఉన్నాయి. పైప్‌లైన్ పనులు పూర్తి అయిన తరువాత రోడ్డు ప్యాచ్‌వర్కు పనులు చేపట్టాల్సి ఉంది. ఒకవైపు పైప్‌లైన్, మ్యాన్‌హోల్స్ నిర్మాణ పనులు పూర్తి అయి నెలలు గడుస్తున్నా రోడ్డు ప్యాచ్ వర్కు పనులు ఇంతవరకు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరదనీటి కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.


పనులు ప్రారంభించిన చోట తెరిచిఉన్న మ్యాన్‌హోల్

పెండింగ్ నీటి బిల్లుల చెల్లింపునకు చివరి తేదీ 30

ముషీరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లోని రిజర్వాయర్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి బిల్లుల చెల్లింపునకు ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని రిజర్వాయర్ డీజీఎం మోహన్‌రాజ్ తెలిపారు. మంగళవారం ముషీరాబాద్‌లోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. రిజర్వాయర్ పరిధిలోని ముషీరాబాద్, ఆజామాబాద్, బాగ్‌లింగంపల్లి సెక్షన్‌లలో తాగునీటి వినియోగదారులు తమ పెండింగ్ బిల్లులను గడువులోపు చెల్లిస్తే ఎలాంటి పెనాల్టీ, వడ్డీ, లేట్ పేమెంట్ చార్జీలు ఉండవని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. లేని పక్షంలో తాగునీటి కనెక్షన్‌ను తొలగిస్తామని హెచ్చరించారు.


బాగ్‌లింగంపల్లిలోని సాయిబాబా ఆలయం చౌరస్తాలో కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

చెట్ల కొమ్మల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి వాటిని రోడ్లపైనే కుప్పలుగా వేసి వదిలి వేసిన అంశాన్ని ఈ నెల 16వ తేదీన చెట్ల కొమ్మలను నరికారు. రోడ్లపైనే వదిలేశారు అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు మంగళవారం సిబ్బందితో వాటిని తొలగించారు. దీంతో షిరిడీ సాయిబాబా ఆలయం చౌరస్తాలో వాహనదారులు, పాదచారుల ఇబ్బందులు తొలగిపోయాయి. దీంతో ప్రజలు, వాహనదారులు, పాదచారులు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.


వివరాలు సేకరిస్తున్న ఎన్యూమరేటర్లు

ముషీరాబాద్‌లో కొనసాగుతున్న ఇంటింటి సర్వే

ముషీరాబాద్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ముషీరాబాద్‌లో ముమ్మరంగా కొనసాగుతోంది. మంగళవారం భరత్‌నగర్‌లో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు సేకరించారు. ఇప్పటి వరకు 40 శాతం వివరాల సేకరణ పూర్తి అయిందని, గడువులోపు మిగతా సమాచారాన్ని సేకరిస్తామని ఎన్యూమరేటర్ కృష్ణవేణి తెలిపారు.

మహిళలు స్వశక్తితో అన్నిరంగాల్లోనూ రాణించాలి

అదనపు కలెక్టర్ పళని కదిరవన్


రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన అదనపు కలెక్టర్ పళని కదిరవన్

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వశక్తితో అన్నిరంగాల్లోనూ రాణించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి పళని కదివరన్ అన్నారు. మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన గ్రంథాలయ ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులకు మరిన్ని విలువైన గ్రంథాలయ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి పొట్లూరు పద్మజ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఫణికుమార్, గ్రంథాలయ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, ఉద్యోగ యూనియన్ నాయకులు కొక్కుల దేవేందర్, తుమ్మ సత్యనారాయణ, శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్, వరప్రసాద్, నరేందర్, మహేష్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అవినాష్‌రావు, వెంకటేష్‌యాదవ్, సుఖేష్‌కుమార్, శ్రీనివాస్, శంకర్, సుబ్బలక్ష్మి, చంద్రకళ, ప్రతిభారెడ్డి, అముక్తమాల్యద, లలిత, లక్ష్మికుమారి, సుజాత, రమాదేవి, గంగాభవాని, ఝాన్సీ లక్ష్మీబాయి, రాధాశాస్త్రి, ఊర్మిళ, విజయలక్ష్మి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీల సమ్మెపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

పీడీఎస్‌యూ


సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేతలు

నల్లకుంట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థల మధ్యలో విద్యార్థులను బలి చేయొద్దని అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని పీడీఎస్‌యూ కార్యాలయంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాల బంద్‌కు పిలుపునిచ్చాయని వారన్నారు. ఈ బంద్ వల్ల మధ్యతరగతి విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఒక వైపు డిగ్రీ సెమిస్టర్ ఫీజులు కట్టి పరీక్షకు ప్రిపేర్ అవుతున్న సమయంలో ఈ కళాశాలల బంద్‌తో వారు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. నేపథ్యంలో తక్షణమే ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, తీగల శ్యామ్, కె.ఝాన్సీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఇందిరాగాంధీ జయంతి


నల్లకుంటలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు జి.లక్ష్మణ్, కే.పీ.మురళీకృష్ణ తదితరులు


నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్ తదితరులు నివాళులర్పించారు.

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)
భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ముషీరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్, కరీం, సలీం ఉన్నారు


ఇందిరాపార్కులోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు వి.డి.కృష్ణ తదితరులు

21 నుంచి శిల్పకళావేదికలో 'లోకమంతన్'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

రాంనగర్: శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు హైటెక్ సిటీలోని శిల్పకళావేదికలో లోకమంతన్ కల్చరల్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం డీడీ కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహం వద్ద బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మీకాంతరెడ్డి, రాంరెడ్డి ఆవిష్కరించారు.

దొంగల ముఠా అరెస్ట్

మూడు బైక్‌లు, విడి భాగాలు స్వాధీనం


బైక్ దొంగల అరెస్ట్‌ను చూపుతున్న ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ రాంబాబు, డీఐ నదీమ్‌హుస్సేన్

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరిని, వాహనాల విడిభాగాలను కొనుగోలు చేసే వ్యాపారిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు మంగళవారం తరలించారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, డీఐ నదీమ్ హుస్సేన్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. భోలక్‌పూర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ షాబుద్దీన్, ఇర్ఫాన్, ఎం.డి. మోహిన్ హుస్సేన్‌లు కొంత కాలంగా ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన బైక్‌లను పార్టులుగా విడదీసి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి కదలికపై ముషీరాబాద్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో భోలక్‌పూర్‌లోని హోటల్ క్యూబా వద్ద దొంగిలించిన వాహనాల విడి భాగాలు విక్రయించేందుకు షాబుద్దీన్, ఇర్ఫాన్, మోహిన్ హుస్సేన్‌లు ప్రయత్నించగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ప్రయత్నంలో మోహిన్ హుస్సేన్ తప్పించుకుని పారిపోయాడు. అయితే షాబుద్దీన్, ఇర్ఫాన్‌లతోపాటు కొనుగోలుదారుడు అన్వర్ హుస్సేన్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి మూడు ద్విచక్రవాహనాలు విడిభాగాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. పారిపోయిన మోహిన్ హుస్సేన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

జిల్లాకు ఆజంపుర స్కూల్ రోల్‌మోడల్‌గా నిలవాలి


హెల్త్‌క్లబ్ అంబాసిడర్‌లను సత్కరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గోల్నాక, నవంబర్ 19 (ఆంధ్రజ్యోతి): నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ సమాజ నిర్మాతలు అని, యువత శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ (లంక)లోని ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల టాయిలెట్‌లో నాప్కిన్ దహన పరికరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుతుక్రమం ప్రకృతి పరమైన చర్య అని దాని గురించి అపోహ, అపనమ్మకాలు, మూఢనమ్మకాలు విడనాడాలన్నారు. యంగిస్తాన్ ఫౌండేషన్ ద్వారా ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని టాయిలెట్‌లో బాలికల కోసం ఇన్సినరేటర్ (నాప్కిన్‌దహన యంత్రం) సురక్షితమైన రుతుస్రావం కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. టీఎస్‌ఐసీ, ఆల్టిమేట్రిక్, యంగిస్తాన్ ఫౌండేషన్ ఆదర్శంగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం ఇన్సినరేటర్‌లను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని హెల్త్‌క్లబ్ అంబాసిడర్‌లకు శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ప్రత్యేక అధికారి జీఎం ఇండస్ట్రీస్ పవన్‌కుమార్, డిప్యూటీ ఐఏఎస్ నిజాముద్దీన్, డిప్యూటీ ఈవో విజయ, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, తహసీల్దార్ వీరాబాయి, యంగిస్తాన్ ఫౌండేషన్ అరుణ్ ఎలమటి, టీఎస్‌ఐసీ కృతిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రావు


సభ కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ కమిటీ సభ్యులు

నల్లకుంట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో జనాభా లెక్కల ప్రకారం 30 లక్షల మంది మాలలు ఉన్నారని, రెండో అతిపెద్ద జనాభా మాలలదేనని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, రాష్ట్ర కన్వీనర్ పి.బల్వంత్‌రావులు పేర్కొన్నారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జన కరపత్రాన్ని కమిటీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. సింహగర్జనసభ కోసం గ్రేటర్ హైదరాబాద్‌లో మాలల ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హైదర్‌గూడలో వారు విలేకరులతో మాట్లాడుతూ మాలల హక్కులు, ఆత్మగౌరవం గురించి సమాజం చర్చించుకునేలా ఈ సభ జరుగుతుందన్నారు. 'జాగో మాల' నినాదంతో సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కమిటీ కో-కన్వీనర్లు తాలుకా రాజేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న మహేందర్ తదితరులు

రాంనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అరే మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం చిక్కడపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం వల్ల రాజ్యాంగ పరంగా రావాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజేపీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఐక్య వేదిక కో-ఆర్డినేటర్ ఏ.దశరథం, గ్రేటర్ అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి రంగు క్రాంతి, ఉపాధ్యక్షుడు నాగేష్, అశోక్, అఖిల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈలు విజయభాస్కర్, వినోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నారెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని న్యూపటేల్‌నగర్, అహ్మద్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 12 గంటలు, బాపునగర్ పరిధిలోని ఒవైసీనగర్, నెక్లెస్‌హోటల్ 11.30 నుంచి 1.30, సిపిఎల్ పరిధిలోని ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ ప్రాంతాల్లో 2 నుంచి 3.30 గంటల వరకు, ప్రేమ్‌నగర్ పరిధిలోని హనుమాన్‌టెంపుల్, సునార్‌బౌలి ప్రాంతాల్లో 3 నుంచి 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠ పూజలు


కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సేవాసమితి సభ్యులు

అంబర్‌పేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట బొడ్రాయి (నాభిశిల) పునఃప్రతిష్ఠ రెండోరోజు పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగర్‌సుధాకర్, కార్యనిర్వాహణా కార్యదర్శి దొవికొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, చీఫ్ అడ్వైజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పింజల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
అంజిరెడ్డి : 99859 21362